

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 23 సెప్టెంబర్ 2025 7 పేజీలు


# రైస్ మిల్లర్ల అంతులేని నిర్లక్ష్యం..!

- లక్ష్యాన్ని చేరడంలో విఫలం
- సీఎంఆర్ బకాయిలు పెండింగ్‌లోనే
- రైస్ మిల్లర్లపై దృష్టి సారించాల్సిందే..



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం అంతులేనంతగా కన్పిస్తుంది.. ఉన్నతాధికారులు ఎంత సమీక్ష నిర్వహించి సూచనలు చేసినా వాటిని పెడచెవిన పెడుతున్నారు. ప్రభుత్వానికి అందించాల్సిన వాటాను అందించడంలో అంతులేని నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.. కొన్ని నెలలుగా మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బకాయిలు అలాగే ఉంటున్నాయి. మరో సీజన్ దగ్గరకు వస్తున్నా మొత్తం బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. 2లో

## భూసేకరణ ప్రక్రియను నెలాఖరులోపు పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి** 2లో










## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

**సూర్య వేల్పూర్**

గ్రామాల్లో సోమవారం నుంచి బతుకమ్మ సంబరాలు ఘనం గా ప్రారంభమయ్యాయి. మొదటగా ఎంగిలి బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించి చివరిగా సద్దుల బతుకమ్మతో సంబరాలను ముగిస్తారు. అయితే బతుకమ్మ పండుగకు ఖచ్చితమైన చారిత్రాకమైన ఆరంభం తెలియదు కానీ దీని వెనుక అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ముఖ్యంగా ఇది పరాంబికులతో సంబంధం కలిగి ఉంటుంది. బతుకమ్మ అనేది జీవితాన్ని ఆశ్రయించు అని అర్థం వచ్చే పదం. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన స్థితిత్వ దేవత అయిన గౌరీదేవిని పూజించడాన్ని సూచిస్తుంది .ఈ పండుగ వ్యవసాయము ప్రకృతి ఆరాధనతో ముడిపడి ఉన్నది .అయితే ఈ బతుక మ్మకు సంబంధించి కొన్ని ప్రాచుర్యం పొందిన కథలు **(మిగతా 2లో)**








# పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

**- జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య యువతి యువకులు, దంపతులు కలశాలతో ర్యాలీ**

**- భక్తులకు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు..!**

**సూర్య,ఎల్లారెడ్డి**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి, స్థానిక ముత్యాల పోచమ్మ ఆలయంలో చైతన్య యూత్ , హిందూ యువ సేన, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంతో నింపాయి. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసు ందరి దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చి ంది. ఆయా మండప నిర్వాహకులు ఉదయం వేకువజామునే ఆలయానికి చేరుకుని భవాని దీక్షను స్వీకరించారు...! కలశాలతో ర్యాలీగా కన్యకాపరమేశ్వరి ఆలయం కు చేరుకున్న ఆర్య వైశ్యులు.దేవి నవరాత్రుల సందర్భంగా సోమవా రం ఉదయం వేకువ జామున ఆర్యవైశ్య మహి ళలు, యువతి యువకులు, దంపతులు, పిల్లల తో పాటు లేచి స్నానాలు ముగించి అంద ంగా ముస్తాబై తెల్లని ధవళ వస్త్రాలు ధరిం చిన యువకులు, కాషాయవస్త్రాలు ధరించిన యువతులు, స్థానిక పోచమ్మ ఆలయం నుండి వాసవి మాత కన్యకా పరమేశ్వరి నీ కీర్తిస్తూ





పాటలు పాడుతూ స్థానిక వైశ్య భవన్ లోని కన్యకాపరమేశ్వరి ఆలయం కు చేరుకున్నారు అనంతరం వేద పండితులు, వేద మంత్రాల మధ్య అమ్మవారి ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం,ఆర్యవైశ్య మహిళలు అభిషేకాలు, అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జిల్లా ఆర్య వైశ్యా అధ్యక్షులు కంచర్ల బాల కిషన్ గుప్తా, ముత్యపు సుదర్శన్ గుప్తాలు మాట్లాడుతూ దేవి నవరాత్రుల కార్యక్రమం భక్తుల మధ్య ఉత్సాహాన్ని నింపి, ఆలయ ప్రాంగణాన్ని శక్తి స్వరూపంగా మార్చింది. శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది పదకొండు రోజుల పాటు కొనసాగనున్నాయని, ప్రతి రోజు అమ్మవారు విభిన్న అవతారాల్లో దర్శనమిస్తారని, వైశ్య భవన్ లో ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు విరితో పాటు ఉప్పల సంతోష్ గుప్తా, ఓర విట్టల్ గుప్తా, డాక్టర్ మారుతీ రావు గుప్తా, కాపర్తి శ్రీధర్ గుప్తాతో పాటు ఆర్యవైశ్య మహిళలు, యువతి యువకులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక మార్గం లో నడిపించడమే హిందూ యువసేన, చైతన్య యూత్ ల లక్ష్యం..! దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చైతన్య యూత్ హిందూ యువసేన సభ్యులు ఈ ఉత్సవాలను సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, హిందూ సంస్కృతిని పరిరక్షించడం యువతను ఆధ్యాత్మిక మార్గంలో ప్రేరేపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని భక్తులు ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి, అమ్మవారి ఆశీస్సులు పొందారు, కార్యక్రమంలో సభ్యులు ప్యాలాల రాములు, సంగమేశ్వర్ , పప్పు వెంకట్, రమేష్, ప్రభాకర్, శివప్రసాద్, విద్యాసాగర్, నవీన్, అర్జు న్ గౌడ్, సాయి, భాను, అర్జున్, ఫణి, కిరణ్, రాహుల్, సూర్య, కపిల్, తరుణ్, సాయిరాజ్, భాస్కర్, మధు, చందు, సంజయ్, ఈశ్వర్, వినీత్, నాగబాబు, సన్నీ, నిహాళ్, మాత స్వాము లు, తదితరులు పాల్గొని, ఉత్సవాలను విజయవంతం చేశారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన పోచమైన యశ్వంత్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడ ంతో స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకు లు మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో బాధిత కుటుంబానికి 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మం జూరు అయింది. ఈ మేరకు సోమవారం చెక్కును, మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనూరి సిద్ధరాములు అంద జేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, గోలకొండ ఎల్లం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి మధు,మామిడి చందు,రామగల్ల బాబు,దయాకర్,రాజేష్,ప్రదీప్, సోహేల్,నవీన్ పార్టీ నాయకులు ఉన్నారు

# మహిళలు కంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మహిళలలో కంటి సమస్యలు రాకుండా ఆకుకూరలు, బలమైన పౌష్టికా హారాన్ని తీసుకోవాలని నేత్ర వైద్యుడు రవీందర్ పాటిల్ చెప్పా డు.స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా సోమ వారం మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 37 మంది మహిళలకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. అలాగే రామేశ్వర్ పల్లి,ఇసన్నపల్లి,కాచాపూర్ గ్రామాలలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రా లలో మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల వైద్యురాలు హేమిమా, డాక్టర్ దివ్య, అమిత, ఆర్ బి ఎస్ కే డాక్టర్లు మనోజ్, సాధన, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్ వైజర్ లు సువర్ణ, రాజమణి, ఎం ఎల్ హెచ్ పి లు పూజ, ప్రశాంత్, నర్సి ంగ్ అధికారి హరిత ఏఎన్ఎంలు శ్యామల,మంజుల, మాధవి, యాదమ్మ, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు మహిళలు ఉన్నారు

# నేషనల్ వాలంటీర్ రక్తదాన శిబిరం

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశా లలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీన నేషనల్ వాలంటీర్ రక్తదాన దినోత్సవ సందర్భంగా సోమ వారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బం ది,స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూఅన్ని దానాల కన్నా రక్తదానం అత్యున్నతమైనది. ఎందుకంటే రక్తదానం ద్వారా ఒక మనిషికి పునర్జన్మనిస్తుంది. రోడ్డు ప్రమాదాలు,సిజేరియన్,డెలివరీలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం కీలకంగా మారుతుంది.అయితే నేటి యువతకు రక్తదానం గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల రక్తదా తల సంఖ్య తగ్గిపో తోందన్నారు.మానవ శరీరంలో ఎర్ర రక్తకణాలు ప్రతి 120 రోజులకు పునరుత్పత్తి అవుతాయన్నా రు.ఈ క్రమంలో రక్తాన్ని దానం చేస్తే అది మరో ప్రాణానికి ఆధారమవుతుంది. కాబట్టి యువతరం ముందుకు వచ్చి రక్తదానాన్నిఅలవాటుచేసుకోవాలి అని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ సుభాష్గౌడ్, అధ్యాపకులు లక్ష్మణ్,అంజయ్య, నాగరాజు, బాన్సువాడ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొలువుదీరిన " అమ్మ జగన్మాత "

**- భక్తులు భవాని మాల ధరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఎదుర్కొన్నారు**

**- పట్టణంలోని పలుమండపాల్లో భవాని అమ్మవారి రూపాలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో స్వామి వివేకా నంద యువజన సమితి ఆధ్వర్యంలో.. మండలి సభ్యులు ఎంతో ఘనంగా అమ్మవారిని ఊరేగింపుగా తీసుకు రావడం మరియు ఘనంగా భక్తుల మధ్య అమ్మ వారిని ప్రతిష్టించి పూజలు చేసి వేడుకున్నారు. అర్చకులు మచ్చేంద్ర పంతులుగారు భక్తులను దీవించి వారి కుటుంబాలు ఆయురా రోగ్యాలతో ఉండాలని దీవించారు , ఈ కార్యక్రమంలో సభ్యులు, భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# విద్యుత్తు తీగలు తొలగించాలని ఆందోళన

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల బహదూర్ పుర కాలనీలో శనివారం రైల్వే పనులలో భాగంగా మొరం తరలిస్తున్న టిప్పర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఒక్కసారిగా 11 కెవి విద్యుత్ తీగలు తెగిపోయి కాలనీలో గల ఇండ్లపై పడ్డాయి. పడిన సమయంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ తీగలను తొలగించాలని కాలనీవాసులు ఆందోళన చేపట్టినప్పటికీ సంబంధిత అధికారులు నచ్చజెప్పి మరమ్మత్తులు నిర్వహించారు. రెండు రోజులు కూడా గడవక ముందే నాణ్యత లోపించిన విద్యుత్ తీగలు సోమవారం మళ్లీ తెగిపడడంతో కాలనీవాసులు ఆందోళనకు దిగి, తాహసిల్దార్ వెంకటరమణ ను కలిసి విద్యుత్ తీగలను ఇండ్లపై నుండి తొలగించాలని వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ. సుమారు 30 ఇండ్లపై నుండి ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు శనివారం జనవాసాల మధ్య తెగిపడ్డ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, రెండు రోజులు తిరగకుండానే సోమవారం మళ్లీ తెగి పడటంతో కాలనీవాసులందరం భయాందోళనకు గురై ఆందోళనకు దిగామని తెలిపారు. నిబంధనల ప్రకారం తగిన రుసుము చెల్లిస్తే 11 కెవి విద్యుత్ లైన్ ను వేరే చోటికి మారుస్తామని విద్యుత్ శాఖ ఏఈ ఆనంద్ కుమార్ తెలిపారు.

# రాష్ట్ర టోర్నీ కి ముస్తాబావుతున్న మైదానాన్ని సందర్శించిన టెక్నికల్ సభ్యులు

**సూర్య ఇందూర్**




ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు ముప్కాల్ లో జరగబోయే 35వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియ న్షిప్ 2025 క్రీడా పోటీలు కు సిద్ధం అవుతున్న ముప్కాల్ గ్రామమున సందర్శించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ సభ్యు లు చంద్ర మోహన్ గౌడ్ , ఎల్లన్న , నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియే షన్ సెక్రటరీ K . గంగాధర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్, శ్రీనివాస్, అనురాధ PD,DSA కబడ్డీ కోచ్ ప్రశాంత్, ప్రేమ్, సాయిలు వ్యాయామ ఉపాధ్యాయులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి దేవాలయంలో చండీయాగం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో వీక్లీ మార్కెట్లో గల శ్రీ రాజరాజేశ్వరా దేవి ఆలయం లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్య ంలో 9 రోజుల చండీయాగంలో సోమవారం రోజునరోజున ఘనంగా మొదటి రోజు యాగం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ పటేల్, మూదాం రాజేందర్ పటేల్, ఆకుల బాలకృష్ణ పటేల్ ఆకుల గోపి పటేల్, పంతులు శ్రీనివాస్, సాయి లు ,గణేష్ ,తోట శంకర్ తదితరులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాగే తొమ్మిది రోజులు ఇండియా లో చేయబడు ను ప్రతి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని సందర్భంగా అర్చకులు తెలియజేశారు.

# "మద్యం సేవించి వాహనం నడపరాదు"

**- పట్టణ సిఐ నరహరి**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి దొరికిన 29 మందిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గారి ముందు హాజరుపరచగా నలుగురికి ఒకరోజు చొప్పున జైలు శిక్ష మరియు మిగతా వారికి జరిమానా విధించడం అయినది. అనంతరం వారికి కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి గారు కౌన్సిలింగ్ నిర్వహించి, ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ రూల్స్ ని ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని తెలియజేసినారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- నాగిరెడ్డిపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో**

**- ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్**

**నాగిరెడ్డి పేట్, సూర్య**

భారీ వర్షాల కారణంగా నాగిరెడ్డి పేట్ మండలంలో వరి పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. సోమవారం నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల రైతులు బోధన్ - హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా మంజీరా నది ఉప్పొంగి ప్రవహించడంతో నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల మండలంలో ఐదు వేల ఎకరాల వరి పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం





వాటిలిందని అయినా ఇప్పటివరకు ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించడంలో తీవ్ర జాప్యం చేస్తుందని రైతులు ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట మండలంలో పంటలు నీట మునిగి రైతులకు నష్టం జరిగిందని అన్నారు. సీఎం నియోజకవర్గానికి వచ్చి వెళ్లి 20 రోజులు గడుస్తున్నా నేటికీ రైతులకు నష్టపరిహారం అందలేదని ఆరోపించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించి వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మండల రైతు సంఘం నాయకుడు బొల్లి నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీలు మనోహర్ రెడ్డి, జయరాజ్, మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, నాయకులు మోతే శ్రీనివాస్, దుర్గారెడ్డి, రాజిరెడ్డి, సంతోష్ గౌడ్, నారాయణ, నాగేశ్వర్ రెడ్డి,కాంతారెడ్డి, ఫరీద్,సంతోష్ గౌడ్,హనుమంత్ రెడ్డి, బాబురావు, మండల బీఆర్ఎస్, బీజేపి, టీడీపీ నేతలు , మండల రైతు నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# కెసిఆర్ దయతోనే దశదిరిగిన దళిత కుటుంబం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కూలి చేస్తే గాని పూట గడవని కుటుంబానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకంతో సూపర్ మార్కెట్ ఏర్పాటుచేసి నడుపుకోవడంతో ఆ కుటుంబం దశ తిరిగింది. ఆ కుటుంబం బతకడమే కాకుండా మరో నలుగురికి పని కల్పిస్తూ జీవనం కొనసాగిస్తున్న సదాశినగర్ మండల కేంద్రం కొమ్ము సాయిలు ను ఆదర్శంగా తీసుకొని మిగతా యువ కులు పనులు చేసుకోవాలని మాజీ జెడ్పిటిసి బడిగెల రాజేశ్వరరావు అన్నారు. సదా శివ నగర్ మండల కేంద్రానికి ఒక కార్యకర్తను పరామర్శించడానికి వెళ్లిన మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావును ఆపి తన దుకాణాన్ని చూడాలని ప్రాధేయపడ్డారు.వెంటనే సూపర్ మార్కెట్ కి వెళ్ళిన ఆయనకు షాపు ఏర్పాటు వల్ల జరుగు తున్న లాభనష్టాలను వివరించారు. తమకు పూట గడబడమే కష్టంగా ఉండేదని కెసిఆర్ ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకాన్ని మాజీ ఎమ్మెల్యే సురేందర్ తమ కుటుంబానికి ఇవ్వడం వల్ల ఈరోజు సమాజంలో తలెత్తుకొని బతుకుతు న్నామని సాయిలు ఆవేదనగా వివరించారు. అందుకే తాను దుకాణం తెరవగానే ఉదయం పూట కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫోటోలకు దండం పెట్టుకుంటున్నానని సాయిలు తెలిపారు. 10 లక్షల పెట్టుబడితో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్లో రోజుకు పది వేల నుంచి 15 వేల వరకు అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పథకం వల్ల తమ కుటుంబ పోష న్నే కాకుండా పిల్లలను కూడా ఉన్నత చదువులు చదివిస్తున్నానని ఎంతో ధైర్యంగా వివరించా రు.అనుగారిన వర్గాలకు కేసీఆర్ పెట్టిన ఈ పథ కం ఎంతో లాభం చేసిందని కొందరు తాత్కాలి కంగా ఇచ్చిన యూనిట్లను దుర్వి నియోగం చేసినప్పటికిని కొంతమంది మాత్రం సద్వినియో గం చేసుకొని సమాజంలో తలెత్తుకొని బతుకు తున్నారని సాయిల్ వివరించారు. ఈ సంద ర్భంగా సాయిలు ఆయన సతీమణి నీ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర రావు మండల మాజీ కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్ అభినందించ ఇదేవిధంగా వ్యాపారం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## సెపక్ తక్రా రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో మహిళలు ప్రథమ స్థానం, పురుషుల జట్టు తృతీయ స్థానం

**సూర్య ఇందూర్**



మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 20 నుండి 22 వరకు జరిగిన 11 వ సెపక్ తక్రా సీనియర్ ఇంటర్ డిస్టిక్ మహిళల, పురుషుల టోర్నమెంట్లో జిల్లా మహిళల జట్టు ప్రథమ స్థానం, పురుషుల జట్టు తృతీయ స్థానం సాధించిందని జిల్లా సేపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి లీగ్ లో వరంగల్ నల్గొండ ఆదిలాబాద్ రంగారెడ్డి పై విజయం సాధించి సెమీఫైనల్కు చేరుకుంది. సెమీఫైనల్ లో కరీంనగర్ జట్టుపై సునాయాసంగా విజయం సాధించి ఫైనల్ చేరుకుంది. ఫైనల్ మ్యాచ్లో హైదరాబాద్ జట్టుపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ జట్టులో అంతర్జాతీయ క్రీడాకారులు ఉండటం విశేషం. అయినా ఆ జట్టును ఓడించడంపై జిల్లా అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. పురుషుల జట్టు లీగ్ లో కరీంనగర్ వరంగల్ మెదక్ పై విజయం సాధించి సెమిస్ కు చేరుకుంది. సెమీఫైనల్ లో అదిలాబాదు పై ఓడిపోయి మూడవ స్థానం కనీసం చేసుకోంది. విజయం సాధించిన క్రీడాకారులకు వనపర్తి డిఎస్పి మరియు సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులు బహుమతులు అందుకోవడం జరిగింది. జిల్లా జట్ల విజయంపై సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కేశవ వేణు, గాధరి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, బాగా రెడ్డి సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా

**సూర్య బాన్సువాడ రూరల్**



దేవి శరన్నవరాత్రుల ప్రారంభ దినాన బాన్సువాడ పట్టణం ఆధ్యాత్మిక రంగులో మునిగిపోయింది.ఆర్య వైశ్య సంఘం,ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యం లో పెద్ద హనుమాన్ ఆల యంలో కొలువైన అమ్మ వారు బాలత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తు లకు దర్శనమిచ్చారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడి పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి శ్రద్ధాభక్తులతో పూజలు నిర్వహించారు.మంగళ వాయిద్యాలు, శంఖ నాదాలు,మంత్రోచ్చారణల మధ్య భక్తులు “జై మాతా దీ” నినాదాలతో ఆలయాన్ని మారుమ్రోగిం చారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్య లో హాజరై కొలువు తల్లి అమ్మ వారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.కార్యక్రమంలో ఉడుగుల విజయ,నార్ల సుజాత, అనేగామ ధనలక్ష్మి,గంగ కవిత,రమ, పవిత్రతో పాటు వైశ్య సంఘం అధ్యక్షుడు నార్ల రాఘవేందర్, రుద్రంగి గంగాధర్,నార్ల ఉదయ్, సిర్న దత్తన్న,రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు .శరన్నవరాత్రుల తొమ్మిది రోజులూ ప్రతి రోజు అమ్మ వారు భిన్న అవతారాలలో భక్తులకు దర్శనమిస్తా రని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల ద్వారా పట్టణంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరుస్తాయని, భక్తులందరూ విస్తృతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జక్రాన్ పల్లి మండల క్రీడా పోటీలలో సత్తా చాటిన తొర్లికొండ విద్యార్థులు

**సూర్య ఇందూర్**



ఈనెల 18 నుండి 20 వరకు జెడ్ పి హెచ్ ఎస్ పడకల్ క్రీడా మైదానంలో జరిగిన జక్రాన్ పల్లి మండల అంతర్ పాఠశాలల క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు పాల్గొని 1) జూనియర్ బాలుర వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం, 2)జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం, 3) సబ్ జూనియర్ బాలుర వాలీబాల్ పోటీలలో ద్వితీయ స్థానం, 4) సబ్ జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో ద్వితీయ స్థానం, 5) జూనియర్ బాలికల వాలీబాల్ పోటీలలో నాలుగవ స్థానం. 6) మార్చ్ ఫాస్ట్ విభాగంలో తృతీయ స్థానం సాధించి బహుమతులు అందుకున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జక్రాన్ పల్లి మండల అంతర్ పాఠశాలల పోటీలలో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ విజయాలకు కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ ను అభినందించారు. జిల్లా, రాష్ట్ర,జాతీయ పోటీలలో రాణించేలా పాఠశాల విద్యార్థులకు మరింత శిక్షణ ఇస్తామన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగా జమున,తొర్లికొండ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగేంద్ర మరియు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్,డాక్టర్ నరసింహారావు, సునీత మాలతి, కృష్ణ, పల్లె గంగాధర్, గౌతమి & వైఎస్ శేఖర్, గ్రామ నాయకులు మరియు యువకులు లు అభినందించారు.

## మాసాని చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం లోని న్యాల్ కల్ గ్రామములోని మాసాని చెరువులో పడి ఓదెల అనిల్ (41) మృతి చెందినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. నగరంలోని పాటి గల్లికి చెందిన అనిల్ స్థానిక బంగారు దుకాణంలో పనిచేస్తుండే వారని శనివారం నుంచి కనిపించక పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు నాలుగో ఠాణా లో ఫిర్యాదు చేసారని పేర్కొన్నారు. ఈ క్రమంలో న్యాల్ కల్ చెరువులో అనిల్ మృతదేహం లభించడంతో పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుడు భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో వివరించారు.

## ప్రారంభమైన దేవి శరన్న నవరాత్రులు

**సూర్య రెంజల్**



దేవీ నవరాత్రులు అనేది భారతదేశంలోనే అత్యంత ముఖ్యమైనటువంటి హిందూ పండుగలలో ఒకటి. ఇది ప్రతి సంవత్సరంలో శరత్రుతువు అశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్య తర్వాత మొదలైన విజయదశమి (దసరా) వరకు తొమ్మిది రోజుల జరుపుకునే వేడుకను దేవి శరన్న నవరాత్రులు అంటారు. సోమవారం అంగరంగ వైభవంగా ఘనంగా మండలంలోని ఆయా గ్రామాలలో దేవి శరన్న నవరాత్రులను ప్రారంభం కావడంతో విగ్రహమూర్తులను భాజా భజంత్రీల నడుమ ఊరేగింపు చేపడుతూ, గ్రామంలోని మండపాలకు తీసుకువెళ్లి పూజ కార్యక్రమాలను పేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా చేపట్టారు. ప్రతిష్టాపన చేపట్టిన తర్వాత తొమ్మిది రోజులపాటు అమ్మవారికి వివిధ రూపాలలో కొలుస్తూ పూజ కార్యక్రమాలను నిర్వహిస్తూ నైవేద్యాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, ఆలయ కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, మాల ధారణ స్వాములు, యువతి,యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయ సేవే డీఎల్ఎస్ఏ లక్ష్యం

**- గ్రామాల్లో యువత సన్మార్గంలో నడవాలి - డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వాములు అవ్వాలి**

**-సీనియర్ సివిల్ జడ్జీ ఉదయ్ భాస్కర్**

**సూర్య వేల్పూర్**

సంవత్సర ఆదాయం రూ. 3లక్షల పరిమితి ఉన్న అన్ని వర్గాల భాధిత ప్రజలకు, మహిళలకు, మైనార్లకు డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ పైసా ఖర్చు లేకుండా న్యాయ సేవలను అందిస్తుందని డీ ఎల్ ఎస్ ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఇటీవలే వీడీసిని రద్దు చేసిన మండలంలోని రామన్నపేట్ గ్రామంలో డిఎల్ ఎస్ ఏ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన గ్రామ ప్రజల నుద్దేశించి మాట్లాడారు.ఏ సమస్య ఉన్న తెల్ల కాగితం పై దరఖాస్తూ వ్రాసి ఇస్తే చాలు భాధితులకు ఎలాంటి ఫీజు లేకుండా లాయర్ ను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారంచేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా ఈ ఆర్మూర్ డివిజన్ లో మూడుప్రధానసమస్యలున్నాయని అన్నారు. ఇందులో వీడీసీల నియంత్రత్వ పాలన, డ్రగ్స్, మూఢనమ్మకాలని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా విలేజ్ డెవలప్మెంట్ కమిటీల పేరిట చట్టాన్ని చేతిలోకి తీసుకొని, సామాజిక బహిష్కరణలకు పాల్పడుతున్నాయని, సాంఘిక బహిష్కరణ చట్ట విరుద్ధమన్నారు. ఈలాంటి నిర్ణయాల కారణంగా విడీసీ లకు శిక్ష తప్పదని, అందుకే గ్రామంలోని ప్రజలు అందరు కలిసిమెలసి జీవించాలన్నారు. తను ఇక్కడికొచ్చి



4 నెలలు గడుస్తుందని ఈ కాలంలో ఈ ప్రాంతంలో మరో ప్రధాన సమస్య యువత డ్రగ్స్ వినియోగమన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో డ్రగ్స్ దుకాణాల్లో, పాన్ షాప్ ల్లో చాక్లెట్, సిగరెట్ ఇలా అనేక రకాలుగా తయారు చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. అందుకే గ్రామాల్లోని అన్ని దుకాణలపై నిఘా వేయాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనను గ్రామాల్లోని ప్రజలందరూ భాద్యత తీసుకోవాలని, తమ తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఓ కన్ను వేసి ఉంచాలన్నారు. డ్రగ్స్ అలవాటు పడ్డ యువకులకు వావి వర్సలు లేక పోగా సైకోలుగా మారి చేసే చేస్టల కారణంగా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి కొడుకులను, తమ్ములను అన్నలను చంపుకోలేక ఏం చేయాలో తెలియక వారి కుటుంబ సభ్యులు నానా వ్యతలు పడుతున్నారని అన్నారు.డ్రగ్స్ వినియోగిస్తూ, వాడుతూ ఎవరైనా పట్టుబడితే స్థానిక లీడర్లు పోలీసులపై ఒత్తిడి తెచ్చి తప్పిస్తున్నారని జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారిని రక్షించడం కూడా తప్పేనాని వాళ్ళు కూడా శిక్ష అర్హులేనన్నారు. దీనితో పాటు కంప్యూటర్ యుగంలో మూఢనమ్మకాలు ఈ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఆరోగ్యం బాగులేకపోతే బొట్టు పెడితే రూ. 3వేలు, తాయిత్తు కడితే రూ. 5వేలు వసూలు చేస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఆరోగ్యం బాగాలేకపోతే హాస్పిటల్ వెళ్లాలని, ఇలాంటి మూఢ నమ్మకాలు నమ్మితే ఆర్థిక నష్టం, ఆరోగ్య నష్టం, ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ఈ డి ఏల్ ఎస్ ఏ ద్వారా మర్డర్, మానభంగం లాంటి కేసులకు నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. డీ ఎల్ ఎస్ ఏ ను ఆశ్రయించిన భాధితులకు ఇమ్మిడియట్ రిలీఫ్ ఉంటుందని, దరఖాస్తూ ఇచ్చిన నెల రోజుల్లో పరిష్కారం లభిస్తుందని అన్నారు. కొన్ని కేసులను దరఖాస్తూ లేకుండా పత్రిక ప్రకటనలను చూసి కొన్ని కేసులను డీ ఏల్ ఎస్ ఏ సుమోటాగా తీసుకొని కేసులు చేసి పరిష్కారం చేస్తుందని ఉదయ్ భాస్కర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ లాయర్లు బాస రాజేశ్వర్, ఆశా నారాయణ, ఎస్సై రాము, అసిస్టెంట్ ప్రొఫెషర్ బట్టు శ్రీధర్,స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, సెక్రటరీ రమేష్, కారోబార్ మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య రెంజిల్**



టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది వైద్యాధికారి డా శహిస్త ఫిర్దోస్ తెలిపారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు దగ్గు దమ్ము, తో బాధ పడుచు న్న, గుట్కా సిగరెట్, బీడీ , జర్ధ, ద్వారా ఇబ్బందుల పడు చున్న వారికి రక్త , ఉమ్ము, x-ray పరీక్షలు నిర్వహించి అవసరమైన వారి కి మందులు అందించారు, టిబి సోకిన వ్యక్తులు భయపడవలసిన అవసరంలేదు, 6 మాసాలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ బోధన్ అయ్యప్ప ప్రతినిధులు శ్రీనివాస్,సత్య స్వామి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపె రవీందర్, రాణి, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, ల్యాబ్ టెక్నీషన్ సాయికిరణ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరు లున్నారు.

## హుంన్సా గ్రామంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య బోధన్ రూరల్**



సాలూర మండలలోని హుంన్సా గ్రామంలో బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులందరూ నూతన వస్త్రాలు ధరించి ఇంట్లో పూజ కార్యక్రమం ముగించుకొని బతుకమ్మని చేతపట్టి వాకిట్లలో, పలు కూడలిలా వద్ద మహిళలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాన్ని నిర్వహించరు. ముందుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. కొంతమంది మహిళలు మాట్లాడుతూ..ఈ పండుగ తెలంగాణలోని ఆడప డుచులు పువ్వులను పూజించే గొప్ప అవకాశం మన తెలంగాణలోని ఉంద న్నారు.ఈ పండుగ ప్రపంచంలోనే మరెక్కడా లేదు. తీరక్క పువ్వుతో ఎంగిలి పూల బతుకమ్మ నుంచి 9వ రోజు సద్దుల బతుకమ్మ వరకు ప్రతి రోజూ పండుగ రోజే.. తీరొక్క పూలతో నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మను పేర్చి.. ఆడబిడ్డలంతా ఓచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ మార్కెటట్ కమిటీ చైర్మన్ చిల శంకర్, మహిళలు చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆలయంలో చోరీ

**- నిందితులను కఠినంగా శిక్షించాలి**

**సూర్య బోధన్**



బోధన్ పట్టణ శివారులోని పోలీసు పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న మర్రి మైసమ్మ మందిరంలో సోమవారం ఉదయం చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయ తాళం పగులగొట్టి అమ్మవారి పూజోపకరణాలు అలాగే హుండీ పగులగొట్టి నగదు అపహరించారు. అట్టి విషయమై పట్టణ సిఐ వెంకట రమణని కలిసి చోరీ చేసిన వారిని తొందరగా పట్టుకొని కఠిన ంగా శిక్షించాలని హిందువాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమాచార ప్రముఖ్ సురేష్ పాటిల్, నగర సహ సంయోజక్ శ్రావణ్, కందికట్ల భాస్కర్, నగర సంపర్కవర్గం సంయోజక్ గుంత శంకర్, సమాచార ప్రముఖ్ పాలకుర్తి లక్ష్మణ్, బోధన ప్రముఖ సోన్ కాంబ్లే, నాగనాథ్, జిల్లా సున్నిత ప్రాంతాల ప్రముఖ్ ఈరపు రం ఒడ్డెన్న, హిందు వాహిని కార్యకర్తలు వెంకట్ గౌడ్, దుబాకేసాయిలు, రాహుల్, రవి, రాజు, సిహెచ్ అబ్బయ్య, బిజెపి నాయకులు కంది కట్ల వాసు, సతీష్ హిందు వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుల అరెస్టు

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం ఏరాజ్ పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి పలువురు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం బోధన్ రూరల్ ఎస్సై మచ్చందర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 16,500 రూపాయలను సీజ్ చేసినట్టు ఎస్సై తెలిపారు. పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఫ్యాషన్ క్లబ్ ను ప్రారంభించిన నూడా చైర్మెన్ కేశ వేణు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో సోమవారం ఫ్యాషన్ క్లబ్ షోరూమ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నూడా చైర్మెన్ కేశ వేణు.చైర్మెన్ మాట్లాడుతూ....దసరా దీపావళి పండుగ సందర్భంగా అఖిలేష్,రాజు,చంటి వీరు అతి తక్కువ ధరకే పెద్దలకు పిల్లలకు షర్ట్ లు ప్యాంట్ లు టీషర్ట్ లు నగర ప్రజలకు అందుబాటులో ఉంచడం సంతోషమైన విషయం అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు స్వాదినియోగం చేసుకోవాలన్నారు.

## జీపీ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలంలోని డీకంపల్లి గ్రామంలో నూతన జీపీ కార్యాలయ నిర్మాణానికి సోమవారం ఆలూరు ఎంపీడీవో గంగారాం,గ్రామస్తులు భూమి పూజ నిర్వహించారు.భావన నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టరుకు సూచించారు.ఈ కార్యక్రమంలో బోజన్న, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన దుర్గాదేవి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలో ని అన్ని గ్రామాలలో దుర్గాదేవి కొలువు తీరింది. ఈ సందర్భంగా అమ్మవారికి ఒక్కో రోజు ఒక్కో అవుతారంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. హిందువులకు అత్యంత ప్రధానమైన పండుగలు విజయదశమి ఒకటి. విజయదశమి దసరాగా పిల వబడి ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తి శ్రద్ధ లతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్క రూపం లో అలంకరించి పూజిస్తారు. తొలి మూడు రోజులు పార్వతిగా పూజలు చేసి అమ్మవారి దీవెనలు అందుకుంటారు. నవరాత్రుల్లో దేవిని పూజిస్తే అది జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. గ్రామాల్లోని మండపాల్లో దీక్ష స్వీకరించిన స్వాములు ఉపవాస దీక్షలను స్వీకరించి చివరి రోజున మాలను విరమిస్తారు.

## శివాలయానికి 5 లక్షల విరాళం

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ దేవి,దేవతల మూర్తులకు మాజీ ఎంపి టిసి ఒడ్డేన్న 5 లక్షల రూపాయలు విరాళంగా అందిం చారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఆ పరమశివుడు ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, హన్మండ్లు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- నవీపేట్**

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో గల మోకాన్ పల్లి గ్రామంలో జరిగిందని ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. మోకన్ పల్లి గ్రామానికి చెందిన గద్దల రాజు (43) ఇంట్లో ఎవరూ లేని సమయంలో మధ్యాహ్నం 3 గంటలకు మనస్తాపానికి గురి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. సుమారు సంవత్సరం క్రితం తన కుమారుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా, భార్య పుట్టింట్లో ఉంటుంది. విద్యుత్తు పనులకు సంబంధించి కాంట్రాక్టర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సత్యనారాయణ వర్ధంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని హాసాకొత్తూర్ గ్రామంలో విజేత యువజన కళా సంఘం వ్యవస్థాపకుడు కీ.శే.లక్మ సత్య నారాయణ 17 వ వర్ధంతి సందర్భంగా అతని చిత్ర పటానికి కళా సంఘం వద్ద పూల మాలను వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది,అనంతరం ఒక నిమిషం పాటు మౌనం పాటించి అతని సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో విజేత యువజన కళా సంఘం అధ్యక్షుడు బద్ధం రవి, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, సక్రటరీ పెద్ది నవీన్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులన్నీ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ధ్రువ పత్రం తీసుకోవాలి

**సూర్య ఇందూర్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన ఐ డి ఓ సి లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఫెసిలిటీస్, ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్లు, బ్లడ్ బ్యాంకులు, ఎక్స్రే క్లినిక్లు మరియు ఆసుపత్రులు సుమారు1000 వరకు రిజిస్టర్ అయి ఉన్నందున వాటన్ని%శీ%టి వద్ద నుండి తయారయ్యే బయో మెడికల్ వ్యర్థాలను నిర్వహించడానికి జిల్లా అథారిటీ డిఎంహెచ్ఓ గారి వద్ద మరియు మెడికేర్ నిర్వహణ సంస్థ వద్ద నుండి సర్టిఫికెట్ ను విధిగా పొందాలని సూచించారు. అట్లా పొందకుండా ఎవరైనా ఇంకా బయో మెడికల్ వ్యర్థాలను నిర్లక్ష్యంతో మున్సిపల్ వ్యర్థాల్లో కలిపేస్తే ప్రజారోగ్యానికి భంగం కలుగుతుందని అనేక వ్యాధులు ప్రబలడానికి అవకాశం ఉందని అట్టివారిపై శాఖా పరమైన తగు చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. ప్రతి ఆసుపత్రి నుండి ప్రతిరోజు బయో మెడికల్ వ్యర్థాలను మెడికేర్ వాహనాల్లో 24 గంటల్లో తరలించాలని



ఒకవేళ దూరాన ఉన్నటువంటి ఫెసిలిటీస్ నుండి 48 గంటల్లో వెహికల్స్ ద్వారా జక్రాన్ పల్లి మండల్ పడకల్లో ఉన్నటువంటి బయో మెడికల్ వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కి తరలించాలని సూచించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియ దీనిని గాడిలో పెట్టడానికే ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఒకవేళ ఆసుపత్రులు మూసివేసినట్లయితే జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించాలని ఇప్పటివరకు 130 ఆసుపత్రులు మూసివేసినట్లు సమాచారం ఉందన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ అంకిత్ గారు మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు మరియు మెడికేర్ నిర్వాహకులు ఐఎంఏ మరియు తానా ప్రతినిధులతో తరచుగా మాట్లాడుతూ ఇంకా ఎవరైనా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ ధ్రువపత్రం పొందని వారు ఉంటే వెంటనే నమోదు చేసుకునేలా మీ మీ సంఘాల్లో చర్చించాలన్నారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి వద్ద నమోదై ఉన్న అన్ని రకాల ఫెసిలిటీసు స్కానిఒంగ్ సెంటర్లు, ల్యాబ్లు,బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ద్రోవపత్రాన్ని పొందాలని తెలియజేశారు. కేవలం ఇప్పటివరకు 269 ఫెసిలిటీస్ మాత్రమే బయో మెడికల్ ధ్రువపత్రాన్ని పొందారని మిగతా వారందరూ వెంటనే తీసుకోవాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింతియాన్ మావి, సబ్ కలెక్టర్స్ బోధన్ వికాస్ మహాతో, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, జి జి హెచ్ సూపరింటెంట్ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్ , మెడికేర్ బయో మెడికల్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ రమేష్, డాక్టర్అంజన, డాక్టర్ సమత, ఐఎంఏ అధ్యక్షులు అజ శ్రీనివాస్ మరియు తానా సెక్రెటరీ, పిఓ సుప్రియ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితుల కొరకు పిఆర్టియు 7 లక్షల విరాళం

**- జిల్లా కలెక్టర్ అంద చేసిన పిఆర్టియూ నాయకులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఎన్నో కుటుంబాలు అతలాకుతలమైన ఊహకందని వర్షాలతో ఉక్కిరిబిక్కిన యిన కామారెడ్డి జిల్లాలోని తోటి మానవులకు సాటివారిగా సాయం చేద్దామని పెద్ద మనసుతో పి ఆర్ టి యు కామారెడ్డి జిల్లా శాఖ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ గారి ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ కొరకు రూ.7,06,011/- (ఏడు లక్షల ఆరు వేలా పదకొండు రూపాయలు ) జిల్లా కలెక్టర్ సహాయ నిధి కి DD రూపములో సోమవారం కలెక్టర్ కార్యాలయములో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సమక్షంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కి అందించడం జరిగింది. సహాయ నిధికి స్పందించిన పి ఆర్ టి యు జిల్లా బాధ్యులను కలెక్టర్ అభినందించి ఆపద సమయంలో ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మీరు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచారని ఇలాంటి సామాజిక కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ సంధర్బంగా జిల్లా అధ్యక్షులు




అల్లాపూర్ కుశాల్ మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకే కాకుండా, సామజిక కార్యక్రమాలలో ముందుంటుందని, గతములో కామారెడ్డి జిల్లా ఏర్పడిన నుండి అనేక సామాజిక కార్యక్రమాలను ముఖ్యంగా 39 పాఠశాలలను దత్తత తీసుకొని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అదేవిధంగా రెడ్ క్రాస్ సౌజన్యముతో 6 సార్లు రక్తదాన శిబిరాలను నిర్వహించి ఇప్పటి వరకు 900 పై చిలుకు బ్లడ్ యూనిట్స్ ఇవ్వడం, కరోనా కాలములో పేదలకు అందించిన 22 రోజులు నిరంతరాయంగా కామారెడ్డి మరియు బాన్సువాడ పట్టణాలలో ప్రతిరోజు 200 మందికి అన్నదానం, అదేవిధంగా అన్ని మండల శాఖలు పేదలకు నిత్యవసరాలు పంచడం, అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవాల నిర్వహణ, 2 రోజుల రెసిడెన్షల్ జిల్లా స్థాయి ఉపాధ్యాయ క్రీడల నిర్వహణ మొదలగు కార్యక్రమాలన్నింటికీ తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి కి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ కి, పెద్దలు బి మోహన్ రెడ్డి కి, పి వెంకట్ రెడ్డి కి, వంగ మహేందర్ రెడ్డి కి, గుండు లక్ష్మణ్ కి ధన్యవాదాలు జిల్లాలో అన్ని విధాలుగా సహకరిస్తున్న మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆయా మండలాలలోని రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు , ప్రాథమిక సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు ఈ కార్యక్రమములో విద్యాశాఖ అధికారి రాజు , పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షులు జే. మధుసూదన్ రెడ్డి, సంగారెడ్డి, గోవర్ధన్, వివిధ మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హన్మండ్లు, రమణ, రామచంద్ర రెడ్డి, ప్రసాద్, సంతోష్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి మరియు పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని,



జిల్లాలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, కలెక్టరేట్ లో సద్దుల బతుకమ్మ వరకు ప్రతీ రోజు ఒక డిపార్ట్మెంట్ బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలకు జిల్లా నోడల్ అధికారిగా డిఆర్డిఓ అన్ని పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన మర ప్రభు

**సూర్య ఇందూర్**



ఆదివారం నుండి ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని తెలిపిన మర ప్రభు కష్టాలనుంచి రక్షించి జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను ప్రార్థించిన మర ప్రభు..

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. సంబరాలను జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పిడి మెప్మా ఆధ్వర్యంలో పట్టణ మహిళా సంఘ సభ్యులు బతుకమ్మలు తయారుచేసి కలెక్టర్ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ తో పాటు సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ అని దేశంలో మహిళలందరూ జరుపుకుని ఒకే ఒక పండుగ బతుకమ్మ అని ఈ బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు కలెక్టర్ కార్యాలయంలో ఎస్ హెచ్ జి గ్రూపు మహిళా సభ్యులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ముస్లిం సోదరీమణులు పాల్గొనడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఇదే విధంగా రోజు వారి డిపార్ట్మెంట్ల వారిగా బతుకమ్మ సంబరాలు ఈ నెల 30 వరకు వేడుకలు జరుపుకోవాలని నోడల్ అధికారి డి ఆర్ డి ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత శాఖల అధికారులు మహిళా సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాదు పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు దుర్గా పరమేశ్వరి మాత మందిరము లో ఏర్పాటు చేసిన నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి అమ్మవారి అలంకరణ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య దుర్గా దేవి అమ్మవారి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రజలందరికీ ముందుగా దేవీ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల మొదటి దినం – బాల త్రిపుర సుందరి అలంకరణ సందర్భంగా " నవరాత్రులు నూతన శక్తి , భక్తి , విజయానికి ప్రతీకలు. ఈ పవిత్ర సందర్భంగా బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ కార్యక్రమంలో పాల్గొనడం మనందరికి దైవానుగ్రహంగా భావించగలము. ఈ ఉత్సవాలు సమాజంలో శాంతి , సమరసత , సద్భావనలకు దోహద పడతాయని ఆశిస్తున్నాను అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాత అమ్మవారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూనట్లు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు పోలీస్ కమీషనర్ గారు స్వయంగా ఒడ్డించడం జరిగింది.ఈ సందర్భముగా అదనపు DCP ( అడ్మిన్ ) బస్వారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ( అడ్మిన్ ), ఎంటిఓ శేఖర్ బాబు ( MTO ), తిరుపతి ( వెల్ఫేర్ ), సతీష్ ( హోమ్ గార్డ్స్ ) మరియు దుర్గా పరమేశ్వరి మాత మందిరం ఆర్గనైజర్స్ సిబ్బంది, పోలీస్ కార్యాలయం సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బంది , ప్రధాన అర్చకులు జోషి వెంకటేష్ శర్మ తదితరులు పాల్గొనడం జరిగింది

# పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

- రాజంపేట పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ - విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతపై దృష్టి పెట్టాలి

- ప్రజలు శాంతియుత వాతావరణంలో దసరా మరియు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర

**సూర్య రాజంపేట**

రాజంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..తనిఖీ సందర్భంగా మొదట రోల్ కాల్‌ను పరిశీలించి హాజరైన మరియు గైర్హాజరైన సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగం మరియు రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించి ఇది సిబ్బందిలో నిబద్ధతను, క్రమశిక్షణను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. సిబ్బందితో మాట్లాడి అన్నిగ్రామాల సమాచారం మరియు సస్పెక్ట్స్,రౌడీ షీటర్స్ ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసును నైపుణ్యంతో, నిజాయితీతో సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్



అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదుల పై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుం దన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విపిఒలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణనే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని అన్నారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పందిస్తూ, ప్రజలకు విశ్వాసం కలిగించేలా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని ఎస్పీ అందించా రు.అదేవిధంగా ప్రజలు ప్రశాంత వాతావర ణంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే విధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని రాజంపేట్ పోలీసులకు సూచించడం జరిగింది.

# గ్రామపంచాయతీ కార్మికుల పోరు బాట

- సిఐటియు ఆధ్వర్యంలో డిపిఓ కార్యాలయం ముట్టడి - గ్రామపంచాయతీ కార్మికుల ఆవేదన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

చాలీచాలని వేతనాలతో ఎవరు చేయని, చేయలేని పనులైన మల, మూత్ర విసర్జనాలు చేసే మోరీలను డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీల బాధలు వర్ణనాతీతం. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఏసీలలో కూర్చొని విధులు నిర్వహించే అధికారులకు గత ప్రభుత్వంలో 15, 20 రోజులు ఆలస్యంగా వేతనాలు వేస్తేనే వారు గగ్గోలు పెట్టారు. అలాంటిది చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తే వారు ఎలా కుటుంబాలను పోషించుకుంటారని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. కార్మికుల సమస్యలపై అధికారులుమాట్లాడతాం, పై అధికారులకు సమాచారాన్ని అందిస్తామని చెప్పడంతో



కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. పోలీసులు వచ్చి ఇక్కడ ఆందోళన చేయవద్దని కార్యాలయం బయటనే ఆందోళన చేయాలని ఐదుగురు వచ్చి మాత్రమే అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని అనడంతో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు లేరని అనడంతో. దీంతో పోలీసులకు కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఎస్సీ ఎస్టీ బీసీలు కావడంతోనే వారి పట్ల అధికారుల చిన్న చూపు చూస్తున్నారన్నారు. ఒక నెల వేతనమైన ఈ నెల ఇవ్వాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి వచ్చే వరకు ఇక్కడ నుంచి మేము లేచేది లేదని కార్మికులు బిస్మించుకొని కూర్చోవడంతో అక్కడికి వచ్చిన జిల్లా అధికారి మురళి మాట్లాడుతూ టాక్సులు వసూలు చేసుకుని వేతనాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 32 జిల్లాలలో పరిస్థితి ఇలాగే ఉందని రాష్ట్రమంతటా వచ్చిన సమయంలోనే కామారెడ్డి జిల్లాకు వస్తాయని, అంతవరకు ఓపిక పట్టాలన్నారు. గ్రామాలలో టాక్సీల కోసం వెళ్తే ప్రజలు తిరగబడుతున్నారని కార్మికుల పేర్కొనడంతో ఒక నెల వేతనం ఈ నెల 28 వరకు ఇప్పిస్తానని కార్మికులకు మాట ఇచ్చారు. దీంతో కార్మికులు జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం ఇచ్చే వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాల్ నర్సు కార్యదర్శి శ్యామ్ ఉపాధ్యక్షులు అంజవ్వ బాల్నర్సు దత్తురామ్ స్వామి రవి రాజయ్య నగర్ రామారెడ్డి మాచ రెడ్డి పాల్వంచ బిక్నూర్ బీబీపేట్ దోమకొండ లింగంపేట్ తాడ్వాయి గాంధారి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు తక్షణ మరమ్మత్తులు

- దెబ్బతిన్న రోడ్లను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణంలోని రోడ్ల కు వెంటనే మరమ్మత్తులు చేయాలని జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ ప్రత్యేక కమిటీకి ఆదేశించారు. అధిక వర్షాలతో కామారెడ్డి పట్టణంలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు కొరకు ప్రత్యేకంగా తక్షణ రోడ్డు మరమ్మత్తుల బృందం ను ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.బారీ వర్షాలకు కామారెడ్డి పట్టణంలో రోడ్లపై ఉన్న గుంతలను సిమెంట్ కాంక్రీట్ తో పూడ్చేందుకు ,60 రోజుల పాటు రోజు స్వతహాగ గుంతలను గుర్తించి & పూడ్చేందుకు ఏర్పాటు చేసిన బృంధాల తక్షణ మరమ్మత్తు వాహనంను కలెక్టరేట్లో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాలతో కామారెడ్డి పట్నంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను వేగంగా నిర్వహించేందుకు ప్రత్యేక వాహనాల ద్వారా టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ బృందం 60 రోజులపాటు ప్రతిరోజు పట్టణంలోని అన్ని



వార్డులను పరిశీలిస్తూ సిమెంట్ కాంక్రీట్ తో గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్, మున్సిపల్ డిఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు. అధిక వర్షాలతో కామారెడ్డి పట్టణంలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు కొరకు ప్రత్యేకంగా తక్షణ రోడ్డు మరమ్మత్తుల బృందం తాత్కాలిక మరమ్మత్తుల కమిటీ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.బారీ వర్షాలకు

కామారెడ్డి పట్టణంలో రోడ్లపై ఉన్న గుంతలను సిమెంట్ కాంక్రీట్ తో పూడ్చేందుకు ,60 రోజుల పాటు రోజు స్వతహాగ గుంతలను గుర్తించి & పూడ్చేందుకు ఏర్పాటు చేసిన బృంధాల తక్షణ మరమ్మత్తు వాహనంను కలెక్టరేట్లో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాలతో కామారెడ్డి పట్నంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను వేగంగా నిర్వహించేందుకు ప్రత్యేక వాహనాల ద్వారా టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ బృందం 60 రోజులపాటు ప్రతిరోజు పట్టణంలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ సిమెంట్ కాంక్రీట్ తో గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్, మున్సిపల్ డిఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలి...!

- సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్..!

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత

**సూర్య ఎల్లారెడ్డి**



బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా హిందూ యువ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్, మాట్లాడుతూ మొదటిరోజు బాలా త్రిపుర సుందరి దేవి గా దర్శనము వేయడంతో సాష్టాంగ నమస్కారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాడిపంట సమృద్ధిగా పండాలని అందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతోటి ఉండేటట్టు చూడాలని ఆ తల్లిని కోరారు, అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత మాట్లాడుతూ దుర్గాదేవి తొమ్మిది రోజులపాటు తొమ్మిది అవతారాలతో ప్రజలకు భక్తులకు సాక్షాత్కరిస్తుందని అందువలన భక్తులు అందరూ తొమ్మిది రూపాయలలో సాక్షాత్కరించిన ఆ జగన్మాతను భక్తితో పూజించాలని ఆయన కోరారు బాలా త్రిపుర సుందరి దేవి. అమ్మవారి కృపా కటాక్షాలు ఎల్లారెడ్డి ప్రజల పై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు భక్తులు, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోండి

- రవాణా శాఖ అధికారికి మొరపెట్టుకుంటున్న టూరిస్ట్ ఓనర్స్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ కి చెందిన స్కూల్ బస్ లు విద్యార్థిని విద్యార్థులను పుణ్యక్షేత్రాలతో పాటు ఇతర ప్రదేశాలలో తీసుకెళ్తున్నారు. అంతేకాకుండా బస్సులో పరిమితికి మించి ఇస్టా రీతిలో సుమారు 70 మంది వరకు బస్సులో ఎక్కించుకొని వండర్లా మ్యూజియం పుణ్యక్షేత్రాలు తిప్పుతూ పరిమితికి మించి వేగంతో స్కూల్ బస్సులను నడుపుతున్నట్లు వారు తెలిపారు.ఈ విషయమై సోమవారం రోజున జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇలా విచ్చలవిడిగా ప్రవేట్ స్కూల్స్ సంబంధించిన బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ తదితర ప్రాంతాలలో ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యం ఆధ్వర్యంలో ఈ బస్సులను నడుపుతున్నారని వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.. లేనియెడల టూరిస్ట్ బస్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

